విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, ఏప్రిల్ 2023

సీసీ రోడ్లతో గ్రామాభివృద్ధి

విశాలాంధ్ర-విడపనకల్లు: హవళిగి గ్రామంలో సిసి రోడ్లు పనులు చేపట్టడంతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తోందని జేసిఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి, సర్పంచ్ గీతమ్మ, ఎంపీటీసీ రాజశేఖర్, వైఎస్సార్సీపీ సిపి నాయకులు రఘురాం పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా కురుబ కాలనీ మల్లమ్మ కట్ట వీధిలో సిసి రోడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ప్రస్తుత ఎంపీపీ నిధుల ద్వారా సిసి రోడ్డు పనులు చేయించడంతో జరిగిందని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్ని గురువారం పనులు ప్రారంభించారు.

ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రజా సంక్షేమం కోసమే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అదే విదంగా ప్రజల సమస్యలను అడిగి

తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతోందన్నారు. వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పిటిసి నీలవేణి, వైస్ ఎంపీపీలు రమేష్, నాగరత్నమ్మ, సర్పంచ్ గాదలింగ, ఎంపీటీసీ రాజేశ్వరి, వైకాపా నాయకులు పరమేశ్వర, యోగేశ్వర్ రెడ్డి, జయరాం రెడ్డి, వీరన్న గౌడ్, వంశి, కురువల్లి వెంకటేశులు, సిద్ధరాంపురం ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మేథో సంపత్తి హక్కులను సాధించాలి

విశాలాంధ్ర - జె ఎన్ టీ యు ఏ: ఇంజనీరింగ్ లో సాంకేతిక విజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులు మేథో సంపత్తి హక్కులను సాధించాలని ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు రంగనాథం గంగినేని పేర్కొన్నారు. గురువారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో మేథోసంపత్తి హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మనుషులు సృష్టించిన వస్తువులు , కష్టార్జితం పై అన్ని హక్కులు సృష్టి కర్తకే వుంటాయని, మన దేశంలో చాల రకాల మేథా సంపత్తి హక్కులు అమలులో వున్నాయని కాపీ రైట్స్ , పేటెంట్ లు, ట్రేడ్మార్క్ లు వంటివి అన్ని ఈ విభాగంలో ఉంటాయని తెలిపారు. కళాశాల డా.వి మూర్తి రావు ఖోకలే , నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఏం. సురేంద్ర నాయుడు , వైస్ ప్రిన్సిపాల్ . బి. రామసుబ్బారెడ్డి , మేనేజ్మెంట్ విభాధిపతి చక్రధర్ , విభాగాధిపతులు రాఘవేంద్ర ప్రసాద్ , రిసర్చ్ అండ్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ స్మిత, అధ్యాపకులు, పాల్గొన్నారు.

సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వతంత్ర శాస్త్రవేత్త, సిరి ధాన్యాల సృష్టికర్త, డాక్టర్ ఖాదర్ వలి కి "పద్మశ్రీ" వచ్చిన శుభ సందర్భంగా ఆదరణ పాడిపంట వారి ఆధ్వర్యంలో 28 తేదీ శుక్రవారం అనంతపురంలోని కమ్మ భవన్ లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా జై కిషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ రూరల్ సిఐ శేఖర్, అర్బన్ సిఐ హరినాథ్,ఎస్సై వెంకటస్వామి తాహసిల్దార్ షాబుద్దీన్ ను వివిధ ప్రభుత్వ శాఖ అధికారులను రైతులను కలిసి సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించినట్లు జై కిషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓబులేసు తెలిపారు.

29 మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 29న శనివారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి గురువారం ప్రకటన తెలిపారు. కావున మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ఎంపిటిసి, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని, ఈ సర్వసభ్య సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు తప్పకుండా అందరూ హాజరు కావాలని వారు కోరారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 51 మంది విద్యార్థు పరీక్షలు రాయగా 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 32 మంది గాను 11 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 33 మంది గాని రేఖ మంది మొదటి సంవత్సరంలో 23 మంది గాను ఎనిమిది మంది ఉత్తీర్ణత సాధించారు. భార్గవి 948, నింబగల్లు మాధవి 939, వర్షిణి 896 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కురుబ దర్గన్న కుమారుడు కురుబ వాసు అంతపురం సోమలదొడ్డి నారాయణ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 912 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామానికి చెందిన పి. వసుంధర అనంతపురం జిల్లా కేంద్రంలో శ్రీ సాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న పి. వసుంధర ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 971 అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థిని తల్లిదండ్రులు పెన్నప్ప గారి గోవిందు ఓబులేసు, విద్యార్థినికి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలియజేశారు.

చురుగ్గా తాగునీటి పైప్ లైన్ పనులు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉదేహాళ్ గ్రామంలో ఆర్డిటి కాలనీ, బీసీ కాలనీలకు తాగునీటి సమస్య లేకుండా తాగునీరు అందించేందుకు గురువారం గ్రామ సర్పంచ్ కోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 17 లక్షలతో తాగునీటి పైపులైన్లు పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ఆర్ డి టి లకు తాగునీటి సమస్య తీర్చేందుకు పైప్లైన్లు ఏర్పాటు చేసేందుకు పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వర తగతిన పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోయ సుశీలమ్మ

విశాలాంధ్ర-ఉరవకొండ: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మరోసారి బోయ సుశీలమ్మతో సహా 20 మందితో ఏడాది కాలపరిమితితో కొత్త కమిటీని ప్రభుత్వం నియమించింది. వైస్ ఛైర్మన్ గా పి చిదంబరి, సభ్యులుగా హనుమంత రాయుడు, కపట్రాల్ల బషీర్,మల్ కేష్, చౌదరి, లలిత,వనజ,హేమవతి,జానకి బాయి, విజయనిర్మల, విష్ణు వందన, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ,వజ్రకరూరు పిఎసిఎస్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి, ఉరవకొండ ఏడిఏ, ఉరవకొండ సర్పంచ్ లలిత సభ్యులుగా నియమితులయ్యారు. నూతన కమిటీ నియామకానికి కృషి చేసిన నియోజకవర్గ ఇంచార్జ్‌కి నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

దీక్ష విరమణ

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి పట్టణంలో గత నాలుగు రోజులుగా ఇసుక అక్రమ రవాణా, పలు అక్రమాలు చోటు చేసుకున్న ఘటనలపై దీక్ష చేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు గురువారం దీక్ష విరమించారు. తాడిపత్రి మున్సిపల్ ఆవరణలో దీక్ష చేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు గత నాలుగు రోజులుగా వివిధ సమస్యలపై రిలే దీక్షలు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. నాలుగు రోజులుగా దీక్షలు చేస్తున్నా అధికారుల చలనం లేకపోవడంతో గురువారం మధ్యాహ్నాం జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్ద నుండి గాంధీ సర్కిల్ వద్ద వరకు పాదయాత్ర చేసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం దీక్ష విరమించారు. కార్యక్రమంలోజెసి ప్రభాకర్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు, యాడికి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు , మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్, రవి కుమార్ రెడ్డి, మధురాజు, బొట్టు శేఖర్, రామచంద్రారెడ్డి, తాంద్ర విక్రం, దడియాల ఆది, మౌలాలి నగరూరు నరసింహులు, శ్యాంసుందర్, మెకానిక్ బాబు, నెట్టికంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి ముగింపు పలుకుదాం

విశాలాంధ్ర-శింగనమల: సిపిఐ ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం సిపిఐ మండల కార్యదర్శి దాసరి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్పయాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రారంభమై గోవిందరాయుని పేట, శోధనపల్లి, మట్లగుంది, సలకం చెరువు, కొరివిపల్లి, ఇరవెందుల, రాజవల్లి, మిద్దెనవాడ, తరిమెల కల్లుమడి, గుమ్మేపల్లి, నాగలగుడం తండా, నాగలగుడం మీదుగా కరపత్రాలు పంచుతూ ప్రచారభేరి నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి ముగింపు పలుకుదాం-దేశాన్ని రక్షించుకుందాం అనేనినాదంతో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై, పాలనపై ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమమే ప్రచారభేరి అనిప్రభుత్వరంగ బ్యాంకులు ఎల్ఐసి,విమానశ్రాయాలు,రైల్వేసంస్థలు, పోర్టులు, ఉక్కు పరిశ్రమలు ప్రవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని, దేశ సంపదంత అంబానీ, అదాని లాంటి పెట్టుబడి దారులకు దోచిపెడుతున్నారన్నారు. మోడీ,అమిత్ షాల ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తున్నా మని మోడీపాలనఅంతా దోపిడీదారుల చేతుల్లోకి వెళ్లిందని, భారతదేశవ్యాప్తంగా, కులాలకుంపట్లతో ప్రజలంతా భయభ్రాంతులతో వణికిపోతున్నారన్నారు. మనదేశం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అమరావతి రాజధాని, విభజన హామీలు, విశాఖ ఉక్కు, రైల్వే జోన్ తదితర అంశాలపై బిజెపి ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయం చేస్తున్నదని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల దరల పెంపుపై సిపిఐ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలలో ప్రజలు పాల్గోనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మధుయాదవ్, ఓబులపతి, స్వర నాగప్ప, బయన్న, చెన్నప్ప, తాతయ్య, రామసుబ్బారెడ్డి, నారాయణస్వామి ,ప్రభాకర్, కోనప్ప, మసద్వలి, దుబ్బన్న, సుంకన్న ,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి పేదలకు సామాన్య ప్రజలకు అండగా ఉండడం పోయి నేడు పెట్రోల్, డీజిల్. గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల పై అధిక భారాలు వేస్తోందని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ 14వ రోజు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు అమాంతంగా పెంచి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలపై భారాలు వేస్తున్న అధికార బిజెపి ప్రభుత్వం పేదలకు విద్య, వైద్యం అందనంత ఖరీదైపోయిందన్నారు. కార్పొరేట్ వ్యాపారంగా మారిపోయ్యాయని, గ్రామీణ పేదలకు జీవనోపాధికి ఆధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం ఆటకెక్కించిందని, దేశవ్యాప్తంగా మహిళలకు రక్షణ లేకపోగా దాడులు అత్యాచారాలు పెద్ద ఎత్తున పెరిపోయ్యాయన్నారు. దళిత, గిరిజన ప్రజల సంక్షేమానికి సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారని, కుల విద్వేశం, పెత్తందారీ తనం, మనువాద శక్తుల అండతో పెట్రేగిపోతున్నాయన్నారు. అదేవిధంగా నిరుద్యోగ సమస్య పెరిగి యువత పెడదారి పడుతూ ఉన్నదని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. ప్రత్యేక హెూదా లేదు, పోలవరం నిధులు లేదు, రాజధాని నిర్మాణం అసలే లేదన్నారు. రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరంలో ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇవన్నీ పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలని, వీటిలో ఏ ఒక్కదానిని కూడా అమలు చేయలేదన్నారు. ప్రపంచంలో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో లక్షలు వేస్తానన్న మోడీ ఈరోజు నల్ల కుబేరులు అండగా ఉంటూ ఆదాని, అంబానీ లాంటి వారికి ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కట్టబెడుతున్నారన్నారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి రైతు ఆత్మహత్యలను నివారించే విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. 9 ఏళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజేపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అయిషా, పార్వతి, సుజాత, నరసింహులు, హనుమంతు, తిప్పేస్వామి, గురుస్వామి, నాగరాజు, శాంతరాజు, నాగిరెడ్డి, హనుమంతు, శ్రీధర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: ఏపీ విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రెండో సంవత్సరం 61 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 38 మంది విద్యార్థులు పాసయ్యారని ప్రిన్సిపాల్ పద్మజాదేవి గురువారం తెలిపారు. బైపీసీలో రిషివర్ధిని 1000 మార్కులకు 943, ఎంపీసీలో 1000మార్కులకు దివిజ 908, సీఈసీలో చైతన్య 760మార్కులు సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో 46 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో పుష్పితశ్రీ 470కి 416 మార్కులు, బైపీసీలో ప్రణతి 440కి 401మార్కు, సీఈసీలో కావేరి 500కి 434 మార్కులు సాధించారని అన్నారు. ఇక కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీలో 35మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ ముత్యాలమ్మ తెలిపారు. వీరిలో మైథిలికి 411, రమ్యకు 399, సునీతకు 391మార్కులు వచ్చాయి. రెండో సంవత్సరంలో బైపీసీలో 35మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించారు. జి.శ్రావణికి 932, ఎస్.మహేశ్వరికి 918, ఎం.ఐశ్వర్యకు 901మార్కులు వచ్చాయన్నారు.

పంచమ వారోత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని కొలగానహళ్లి లో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం వైభవంగా పంచమ వార్షికోత్సవ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే వేదవతి హగది నుండి ఊరేగింపుగా జలాన్ని తీసుకుని వచ్చి స్వామివా రికి జలాభిషేకం చేశారు. అనంతరం పుష్పాలంకరణ, ఆకు పూజ, పంచామృత అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు హాజరై వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: రాయదుర్గం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు మారుపేరుగా, విరాళం అందించేధాతగా, ప్రజల అభిమానం చూరగొంటున్న రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు, రాయదుర్గం లక్ష్మీ బజార్లో వెలిసిన లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు నాయకుల బండి క్రిష్టప్ప. అన్ని వర్గాల నుంచి అభినందనలు అందుకుంటున్నాడు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పేరు తెచ్చుకుంటు తోచనంత విరాళం అందిస్తూ ఆయా సామాజిక వర్గాల వారి నుండి దీవెనలు అందుకుంటూ దాతగా మెప్పుపొందుతున్నాడు . వాల్మీకులకే కాదు అన్ని వర్గాల పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తు అన్ని సామాజిక వర్గాల్లో మనవాడు బండి అంటూ ముద్ర వేసుకున్న స్నేహశీలి అందరికి అందుబాటులో ఉంటూ చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడన్న ఆదరణ పొందుతున్నాడు. రాయదుర్గం నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన వారే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ఆయా సామాజిక వర్గాల వారికి దేవాలయాల్లో దేవతల కళ్యాణం లాంటి అనేక సేవా కార్యక్రమాలకు, నూతన దేవాలయాల నిర్మాణంకు, ఆలయాల అభివృద్ధికి, శిథిలావస్థలోని దేవాలయాల పునరుద్ధరణకు ఆశించి వచ్చిన వారికి తోచినంత విరాళం అందించి చిరునవ్వుతోపంపుతూ పెద్దల ఆశీర్వాదం అందుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితె రాయదుర్గం పట్టణం లక్ష్మి బజార్లో కొలవై ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ అధ్యక్షుడు గెల్లి రామరాజుకు 10000 రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మీకు తోచినంత విరాళం అందించినందుకు ధన్యవాదములనితెలిపారు. మిత్రులు గురు మాల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని ఆర్టీసీ బస్టాండ్

విశాలాంధ్ర బుక్కపట్నం: సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలో ని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి కి నోచుకోలేదని శిథిలావస్థకు చేరుకుంటున్న ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేసి బస్సు రాకపోకలు కల్పించాలని తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. గురువారం బస్టాండ్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ 1988 వ సంవత్సరం అప్పటి ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యే కేసన్న చేతుల మీదుగా బస్టాండ్ ను ప్రారంభించారని అప్పట్లో ఇక్కడి నుంచి కడప,చెన్నయ్ ,అనంతపురంతిరుపతి వంటి నగరాలకు బస్సు సౌకర్యం తో బస్టాండు నిత్యం జనంతో ఉండేదనికాగా నేడు సదుర ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో బస్టాండ్ శిథిలావస్థకు చేరి నిర్మానుషంగా మారిపోయిందని తెలిపారు. బస్టాండ్ ను మరమ్మతులు చేయించి దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నపించుకున ్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందనితెలిపారు.టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన బాస్టాండ్ శిథిలావస్థకు చేరిందిఅని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు కలగజేసుకొని బస్టాండుకు మరమ్మతులు చేయించి పూర్వ వైభోగం తీసుకురావాలని సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.



ఏడారి నివారణకు అనంతకోటి వృక్షమహోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాలలో ఇసుకమేటలు ఏర్పడి ఇక్కడ భూభాగము ఇసుకమయమై ఎడారిగా మారబోతోందని, వస్తున్న వార్తలపై అనంతపురు ప్రకృతి ధర్మ పీఠం ట్రస్టు బృందం వ్యవస్థాపకులు, చైర్మెన్ జీ. శ్రీనివాస్, కమిటీ బృందం గురువారం పరిశీలన చేసింది. మండలం లోని దర్గాహొన్నూరు, కళ్లుదేవనహళ్లి, గోవిందవాడ, బొల్లనగుడం తదితర గ్రామాలలో వేదవతి హగరి పరివాహక ప్రాంతంలో ఇసుకమేటలను పరిశీలించారు. ఎడారి కాబోతున్న అనంతపురం జిల్లాను కాపాడుకునేందుకు అనేక ప్రాంతాల్లో అనంతకోటి వృక్ష మహోత్సవాన్ని ప్రారంభించి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన చెప్పారు. ఎడారి నుండి కాపాడడానికి అనేక రకాలుగా ట్రస్టు కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు వేడి భూగర్భజలాలు పెరిగి రైతులు విస్తారంగా పంటలు వేయడం వల్లన ఇసుకమేటలు క్రమక్రమంగా ఒక చోట నుండి ఇంకొక చోటికి కదలకుండా ప్రకృతి ఆపడం జరుగుతుందన్నారు. శ్రీ జీ ప్రకృతి. ధర్మనీతు కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీహరి, కెసాన్ సెల్ కన్వీనర్ సతీష్కుమార్, ప్రముఖ జియాజిలిస్టు ఏవీఎస్ చౌదరి, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటేశులు, వృక్షశాస్త్ర అధ్యాపకులు కలిసి ఒక కమిటీగా ఏర్పాటు చేసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ కమిటీ నివేదిక ప్రకారం గతంలో కన్నా చాలా వరకు ఇసుకమేటలు తగ్గినట్లు తెలిపారు. ఇక్కడ రైతులకు ఇసుకమేటలపై పందాలు ఏ రకంగా పండిస్తున్నట్లు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. గతంలో 150 నుండి 300 అడుగులలో బోర్లు చేసినా నీరు పడేవి కావని, ఇపుడు 20 నుండి 50 అడుగుల లేసి నీరు పడుతున్నట్లు రైతులు అన్నారని తెలిపారు. ఎడారి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి శ్రేజ్ ప్రకృతి ధర్మ వీరం ట్రస్టు ఆహర్నిశలు పనిచేస్తుందని మరికొద్ది రోజుల్లో అనంతకోటి వృక్ష మహొత్సవం ఫలితాలు కనబరుస్తామన్నారు.

పేదరికాన్ని అధిగమించి మార్కులతో 'మణి'హారం..!!

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: చదువుకోవాలని పట్టుదలకు పేదరికం అడ్డురాలేదు. తన ఇంటి నుంచి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుందుర్పి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లాలంటే ఆటోలు బస్సులు లేకపోవడంతో తన తండ్రి ద్విచక్ర వాహనంలో ప్రతిరోజు వెళ్లివస్తూ ఇష్టపడి చదివి అత్యధిక మార్కులతో శభాష్ అనిపించుకుంది ఆ విద్యార్థిని. అనంతపురం జిల్లా కుందుర్పి మండలం బసాపురం గ్రామానికి చెందిన బి.మణి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో 820/1000 మార్పులు సాధించి శభాష్ అనిపించుకుంది. కార్పొరేట్ కళాశాలలో చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురు కావడంతో అరకొర వసతులు ఉన్నప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన బి.మణి పట్టుదలతో ఇంటర్మీడియట్ బైపీసీలో అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో ఉత్తమ విద్యార్థినిగా రాణించింది. బసాపురానికి చెందిన సిపిఐ కార్యకర్త రవి, మారతమ్మ ల కూతురు బి.మణి ఉత్తమ మార్కులు సాధించడం పట్ల నియోజకవర్గం సీపీఐ నాయకులు అభినందించారు.. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహదేవ్ , వై.గోపాల్ , నాయకులు రామదాసు, శివలింగప్ప, తిరుపాల్, మురళి తదితరులు విద్యార్థి బి.మణి ని అభినందించారు.

ఉరవకొండ: పట్టణంలోని ఇందిరా నగర్ లో నివసిస్తున్న టైలర్ కే చంద్రశేఖర్ కుమార్తె కే రూప ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి సత్తాను చాటింది. తల్లిదండ్రులు కూలి పని చేస్తూ తనను చదివిస్తున్నందున వారి ఆశలు మమ్ము చేయకుండా చదువులో మొదటిగా నిలిచింది. చంద్రశేఖర్ రమాదేవి దంపతుల కుమార్తె రూప ఆదోని మండలం ఆరేకల్లు గ్రామం వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే బిసి బాలికల కళాశాలలో సి.ఈ.సి గ్రూపులో 901 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులు సంతోషాన్ని నింపింది. తమ ఆశలకు దీటుగా ఉత్తమ మార్కులు సాధించి తమ కుమార్తె ఉత్తీర్ణత సాధించినందుకు ఆ అమ్మాయి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, ఏప్రిల్ 2023

ఇసుక నిల్వల పెంపునకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో ప్రజా అవసరాలకు ఎలాంటి కొరత లేకుండా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఇసుక రీచుల నుంచి ప్రజల అవసరాల కు మరియు ప్రభుత్వ పనుల నిర్మాణాలకు సరిపడా ఇసుకను సేకరించి స్టాక్ పాయింట్ లో నిలువ ఉంచాలని సూచించారు. అనంతరం బత్తలపల్లి మండల పరిధిలోని దంపెట్ల, తాడిమర్రి మండల పరిధిలోని సిని రేవుల్లో వున్న రెండు డిసిలిటేషన్ ఇసుక రీచ్ లను కొత్తగా గుర్తించడంతో వాటికి కమిటీ సమావేశంలో ఆమోదాన్ని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా శాఖల ద్వారా అనుమతి పత్రాలు వచ్చిన తదుపరి రీచులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు . అక్రమ ఇసుక రవాణాను అరికట్టవలసిన బాధ్యత అధికారులపై ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్,గనుల శాఖ శాఖ డిడి వై నాగయ్య ,ఏడి రామకృష్ణ ,ఇరిగేషన్ ఈ ఈ ప్రతాప్ ,, ఆర్ .కె.ప్రసాద్, డిపిఓ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ సి రషీద్ ఖాన్,ఎంవీ ఐ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రేగులర్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇందిరా పార్క్ నందు ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం గురువారం ముత్యాలప్ప అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో మున్సిపల్ వర్కర్ల సమస్యలపై పెద్ద ఎత్తున రాజీలేని పోరాటలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏఐటియుసిలో చేరటం చాలా అభినందనీయమని కొనియాడారు. ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి , పట్టణ అధ్యక్షులు జబీవుల్ల, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, చేనేత కార్మిక సంఘం జిల్లా కోకన్వీనర్ వెంకటేశప్ప, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, ఫక్రుద్దీన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈరప్ప, తిరుమలేష్, నవీన్, సురేష్, బాలాజీ, కుళ్లాయప్ప, లక్ష్మీదేవి, వినోద్, మూర్తి, కే.వెంకటేష్ , టీ. బాలాజీ, వెంకటేష్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: క్రమశిక్షణతో కూడిన విద్య మంచి జీవితాన్ని ఇస్తుందని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు వెళితేనే ఇది సాధ్యపడుతుందని ఎస్కే యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య ఎం.వి. లక్ష్మయ్య, ప్రిన్సి పాల్ ప్రభాకర్ రెడ్డి, పెను కొండ న్యాయవాది ప్రతాప్ రెడ్డి, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పట్ట ణంలోని గుట్ట కింద పల్లి లో గల కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత స్థలదాత సిరిపి ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన ఆర్ వో ప్లాంటును ఎస్కే యూనివర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అనంతపురం వాస్తవ్యులు ప్రస్తుతం అమెరికాలోని కాలిఫోర్నియాలో స్థిరపడిన డాక్టర్ వినోద్ డాక్టర్ క్రైప ప్రసాద్‌లు తమ తండ్రి జ్ఞాపకార్థం రూ.1, 20,000 రూపాయలు విలువ చేసే మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభదాయకమన్నారు. శిరిపి మారుతి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, అధ్యాపకులు రబియా బేగం ,చిట్టెమ్మ, శమీ ఉల్లా, కిరణ్ కుమార్,పావని, భువనేశ్వరి, రామమోహన్ రెడ్డి, పుష్పావతి, గౌతమి, ఆనందు, స్వామి తో పాటు బోధనేతర సిబ్బంది, పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-సికేపల్లి: రామగిరి మండలం, కొండాపురం పంచాయతీ, రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన పలువురు గురువారం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన నరసింహులు, నాగరాజు, మద్దిలెటి తదితరులను రామాంజి రెడ్డి, మహదేవ, తెలివి నాగరాజు,గోపాల్ శ్రీరామ్ తదితరుల సమక్షంలో వైఎస్సార్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకుల దుబ్బార్లపల్లి కురబ వెంకటేష్, ఓబులపతి, కొత్తగేరి నరేంద్ర తదితరలు పాల్గొనడం జరిగినది.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక గ్రంథాలయాని గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమా మోహన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి గ్రంథాలయ పన్నులు వసూలుకు కృషి చేయాలని ఆదేశించారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలను డిమాండ్ రిజిస్టర్లో నమోదు చేయాలని, సాధ్యమైనంత వరకు తెప్పిస్తామని గ్రంథాల అధికారి నాగరాజుకు తెలియజేశారు.

పెనుకొండ: పెనుకొండ శాఖా గ్రంథాలయమును గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమా మోహన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ఎం మోహన్ రెడ్డి, పెనుకొండ గ్రంథాలయ అధికారి మహబూబ్ భాషా, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని ఎంఎం పాళ్యం గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తను గురువారం పరామర్శించారు. అదేవిదంగా పలు వివాహాల్లో పాల్గొని వదు వరులను ఆశీర్వదించారు. కోడిపల్లి గ్రామంలో రత్నగిరి కొల్లపురమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శిర పట్టణంలో ఒక వివహానికి అలుడి గ్రామంలో ఒక వివాహానికి, రొళ్ళ లక్ష్మీ ప్యాలస్ లో ఒక వివాహానికి, హెూసకేర గ్రామంలో ఒక వివాహానికి హాజరయ్యారు దొక్కపల్లి గ్రామంలో ఒక శుభాకార్యానికి పాల్గొని, నిద్రగట్ట గ్రామంలో గృహప్రవేశానికి హాజరైనారు. ఈకార్యక్రమంలో అగలి జడ్పీటీసీ ఉమేష్, రొళ్ళ, గుడిబండ, అమరాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సేవలు అనన్యమైనవి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: దేశ సైనికుల సేవలు అనన్యమైనవని, దేశ ప్రజలకు రక్షణ, భద్రత కల్పిస్తున్నారని ఆదర్శ సేవా సంఘం, ఆదర్శ పార్కు సంఘం వ్యవస్థాపకులు భీమిశెట్టి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు చెన్న ప్రకాష్, కార్యదర్శి గుద్దిటి నాగార్జున, ధర్మవరం మాజీ ఆర్మీ అసోసియేషన్ అధ్యక్షులు రామిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పీఆర్టీ వీధిలో జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతిలో ఐదు మంది సైనికులు మృతి చెందడం, ఆ తర్వాత బుధవారం చతిస్గడ్ మావోయిస్టుల చేతిలో పదిమంది భారత సైనికులు మృతి చెందడంతో గురువారం గల ఆదర్శ సంఘము పార్కు వద్ద మృతి చెందిన సైనికులకు సంతాప సభను ఏర్పాటు చేశారు.

పశుగ్రాసం దగ్ధం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బుక్కపట్నం రోడ్డులో సంగమేశ్వరం ఆలయం సమీపంలో గడ్డివాముకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అది పూర్తిగా దగ్ధమైంది. కెంపుల లక్ష్మి పాడి గేదెలకు అక్కడ వరిగడ్డి 15 బండ్లు వాము వేసి వాటిని పశువుల మేత కోసం ఉపయోగించుకుంటున్నాది. అయితే గురువారం సాయంకాలం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అది అగ్నికి పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించడంతో వారు పుట్టపర్తి నుండి వచ్చి ఈ మంటలను ఆర్పి వేశారు.

ఆధార్ నమోదు కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆధార్ నమోదు కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీడీవో రాబట్ విల్సన్, స్వచ్ఛంద రాష్ట్రడైరెక్టర్ బి నారాయణ రెడ్డి, సంస్కృతిక జిల్లా అధ్యక్షుడు జై మారుతి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులతో మండలం సమస్యలు సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి, అడిగి తెలుసుకున్నారు.

రైతుల సమస్యలు ముఖ్యమంత్రికి పట్టవా?

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటించినప్పుడు ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి వద్ద వినతిపత్రి ఇవ్వడానికి రైతులు నిరీక్షణ చేసిన, ఆపకుండా పుట్టపర్తికి వెళ్లిపోవడంలో ఆంతర్యం ఏమిటని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన వెళ్లినప్పుడు ప్రజలు సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాలను కూడా అందుకోకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి ఎవరిని ఉద్ధరించడానికి నార్పల పర్యటనకు వచ్చారని వారు ప్రశ్నించారు. బటను నొక్కడానికి అయితే తాడేపల్లి నుంచి కూడా నొక్క వచ్చునని వారు ఎద్దేవా చేశారు. అకాల వర్షాల వల్ల రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారని, మరి ఆ రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ప్రకటించావా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. రైతులు, ప్రజలతోనే నేరుగా ముఖ్యమంత్రి మాట్లాడితేనే మీ పరిపాలన ఎలా ఉంది? ప్రజలు కు సమస్యలు ఉన్నాయా? అన్న విషయాలు తెలుస్తాయని తెలిపారు. పోతుల నాగేపల్లి లేఅవుట్ వద్ద రైతులు ముఖ్యమంత్రిపై దాడులు చేయడానికి రాలేదని తమ కష్టాలు తెలుపుకోవడానికి వచ్చారని తెలిపారు. రైతులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి చేసిన మోసాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడానికి రైతులు కాన్వాయ్ ను అడ్డుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయం పట్ల స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, పర్యటన విజయవంతం కావడంలో కొన్ని పార్టీలు బురద జలడం మానుకోవాలని, రైతుల్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ తుంపర్తి పోతుల నాగేపల్లి రైతుల జీవితాలను బుగ్గిపాలు చేసింది టిడిపి ప్రభుత్వమేనని, బలవంతపు భూసేకరణతో పచ్చని పంట పొలాలను నాశనం చేసిన చరిత్ర టిడిపి దేనని రైతుల కు తెలుసునని తెలిపారు. ఆనాడు రైతుల పక్షాన మొదటి నుండి పోరాటం చేసింది నేనేనని ఒక్కో రైతుకు జగనన్న కాలనీలో ఐదు సెంట్లు ఇచ్చేలా చర్యలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఆనాటి తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో ఎన్నికలకు ముందు హడావుడి చేసి కనీసం లేఅవుట్లు కూడా వేయకుండా రైతుల గోడు వినకుండా పోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు?.
రాజకీయాలు చేయడం మాజీ ఎమ్మెల్యే గోనుగ ుంట్ల సూర్యనారాయణకు మామూలేనని తెలిపారు. కాన్వాయిని అడ్డుకునే ముందు రైతులు తన వద్దకు వచ్చి ఉంటే పూర్తి న్యాయం జరిగేలా ముఖ్యమంత్రితో మాట్లాడే వానిని వారు తెలిపారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: కరువు కాటకాలతో అల్లాడుతున్న సమస్త మానవాళి, పశు పక్షాదుల దహార్తిని తీర్చేందుకు భగీరథుడు కటోర తపస్సు చేసి పరమేశ్వరుడిని మెప్పించి ధివి నుంచి భూమికి గంగను తెప్పించిన మహెూన్నత శక్తి భగీరథ మహర్షి అని ఉప్పర సంఘం నియోజకవర్గం కన్వీనర్ గంటా శ్రీనివాసులు కొనియాడారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప్పర సంఘం నాయకులు మాట్లాడుతూ భగీరథ మహర్షి దైవభక్తి తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సంఘం నాయకులు, కులస్థులు జస్వంత్, గణేష్, ఆశాది శీన, మణి , భూదేవి, లక్ష్మీదేవి, కుమారి, మధు, గంగరాజు, కుల్లయప్ప, ఆశాది ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గురువారం సబ్ కలెక్టర్ కార్తిక్ భగీరథ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు. ఆనాడు భగీరథుడు చేసిన ప్రయత్నాలు మానవ సంకల్ప సిద్ధికి ఎంతగానో దోహద పడుతున్నాయని తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో మెరుగైన ఫలితాలు వచ్చాయని, ఈ ఏడాది ద్వితీయ సంవత్సరం లో 55 మంది విద్యార్థులకు గాను 29 మంది ఉత్తీర్ణత సాధించగా, మొదటి సంవత్సరం లో 23 మంది విద్యార్థులకు గాను 12 మంది ఉత్తీర్ణులైనారనీ ఎం. అపర్ణ, ఐశ్వర్య ప్రధమ స్థానంలో నిలువగా . పి. శ్వేత, శోభన ద్వితీయ స్థానం సాధించినందుకు జిల్లా స్థాయి సగటు కంటే ఎక్కువ శాతం ఫలితాలు సాధించి టాప్ టెన్ లో నిలిచినందుకు గ్రా మీణా ప్రాంత విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు ప్రిన్సిపాల్ ప్రభాకర్,అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తమ పిల్లలను ఆమడగూరు కళాశాల లో చేర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బాలాజీ మనోహర్

విశాలాంధ్ర - హిందూపురం: మేనెలలో కర్ణాటకలో జరుగబోవు యమ్. యల్. ఎ. ఎలెక్షన్ కుగాను గౌరీబిదనూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శివశంకర్ రెడ్డి పోటీలో వుండగా, ఎన్నికలకు పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, బెంగళూరు సిటి ఎన్నికల పరిశీలకుడు రఘువీరారెడ్డి సూచన మేరకు, హిందూపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలాజీ మనోహర్ అధ్వర్యంలో గురువారం అమానుల్లా, యునెస్, జమీల్, రవి గౌరీబిదనూర్లో శివశంకర రెడ్డి గెలుపుకోసం, యమ్ యల్ ఏ ప్రచారంలో పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని ఎర్రమంచి సచివాలయ పరిధిలోని హరిపురం, కురుబవాండ్లపల్లి గ్రామాలలో గురువారం సర్పంచ్ నాగమూర్తి మరియు మండల వైస్ ఎంపీపీ రామాంజనేయులు ఆధ్వర్యంలో హరిపురం గ్రామం నుంచి మొదలై కురుబవాండ్లపల్లి వరకు గడపగడపకు జగనన్న మన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శంకరనారాయణ పాల్గొని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి కుటుంబానికి ఇంతవరకు అందిన సంక్షేమ కార్యక్రమాలు ఇంకా లబ్ధిదారులకు అందవలసిన సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుంటూ ప్రతి గడపను పలకరిస్తూ జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని కొనసాగించారు. సంక్షేమ సారథిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. నవరత్నాల అజెండాతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధి పొందిన లబ్ధిదారులు మరల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని, ఇంకా మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో జరగాలంటే జగన్మోహన్ రెడ్డి పట్ల అభిమానము చూపాలని, ప్రతి గడపలను సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజలు గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర అంశాల గురించి ప్రస్తావన చేయగా వాటన్నిటిని త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గీత రామ్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శివ శంకరప్ప, తాహసిల్దార్ స్వర్ణలత, శ్రీకాంత్ రెడ్డి, బాబు, నారాయణస్వామి, ఆదినారాయణ,శ్యామ్ నాయక్, డీలర్ మారుతి, కొండల రాయుడు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, ఇతర సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర -బుక్కపట్నం: మండల పరిధిలోని జానకంపల్లి గ్రామంలో పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. వివరాలు మేరకు జానకంపల్లి గ్రామ సమీపంలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో గురువారం తమ సిబ్బందితో కలిసి దాడి చేయగా ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 13,960 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

వైసీపీ నేత తల్లి మృతి

విశాలాంధ్ర - అగళి : మండల అధ్యక్షుడు మహీంద్రా తల్లి మృతదేహనికి మడకశిర శాసన సభ్యులు తిప్పేస్వామి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మహీంద్రా తల్లి కామాక్క కొద్దీ రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే మహీంద్రా ఇంటికి చేరుకొని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నాయకులు సురేష్, నటరాజ్, చం ద్రప్ప, వినయ్ కుమార్, లింగరాజు, హనుమంతరాయప్ప, సతీష్ పాల్గొన్నారు.

ఐటీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, క్లస్టర్ ఇంచార్జ్ లకు,యూనిట్ ఇంచార్జ్ లకు, బూత్ ఇంచార్జ్ లకు, పంచాయతీ, వార్డు అధ్యక్షులకు ఆర్ టి స్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందురు కష్ట పడి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలు హౌస్ మేపింగ్, ఇదేం కర్మ మన రాష్ట్రానికి, ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు, టెలిగ్రామ్ బాట్ ఇన్స్టాల్ ,వలు కార్యక్రమాలలో రాష్ట్రంలోనే పెనుకొండ నియోజకవర్గం ప్రథమంగా ఉండాలని కోరారు. ఆర్ టి ఎస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ మనోహర్ నాయుడు, ఐ టి డి పి పార్లమెంట్ అధ్యక్షులు రామాంజినేయులు, ఆర్ టి ఎస్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ నరేష్ యాదవ్, టెక్నీకల్ ట్రైనర్ వెంకటరమణ, రాప్తాడు ఆర్ టి ఎస్ కో ఆర్డినేటర్ అప్పస్వామి, హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన సంప్రోక్షణ మహెూత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రముఖ మహిమగల దుర్గమ్మ దేవత దేవస్థానంలో 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు మూడు రోజులు పాటు సంప్రోక్షణ మహెూత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సిరిపి పర్వతయ్య, దాతల, భక్తాదులు సహకారంతో నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు గురువారంనాడు దుర్గమ్మ తల్లిని ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు, వివిధ ఆభరణాలతో అలంకరించి, ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. ఈ వేడుకకు ఆలయ కమిటీ వారు మేరకు తిరుమల తిరుపతి వేద పాఠశాల నుండి రామకృష్ణ శర్మ, పనింద్ర ,సురేష్, రవీంద్రనాథ్, నాగసాయి, లోకనాథ శర్మ, శ్రీ చంద్ర న్ లచే వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ, సాంప్రదాయ పద్ధతిలో కలస స్థాపన, అంకురార్పణ వేదిక రాదన రుద్వీకరణ, గణపతి, నవగ్రహ, పుణ్యాహవాచన, తదితర పూజా కార్యక్రమాలు వేదమంత్రాల తో, భక్తి భావనల నడుమ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు సాగా మురళి, గుర్రం రాధా, గుజ్జల నాగమ్మ, సాకే చౌడప్ప, నామ రాజశేఖర్ గుప్తా, బోయ నారాయణ, బోయ దుర్గ భవాని, పూజారి రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని మోటువారి పల్లి గ్రామము నందు గురువారం ఆంజనేయ స్వామి దివ్య విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో గ్రామస్థుల తో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ , నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో గ్రామస్థుల తో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత. ఆమెకు దేవస్థానం కమిటీ వారు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేయించి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూముల పత్రాల పరిశీలన

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఓడిసి మండలం తంగేడు కుంట కు చెందిన రైతువారీ శోత్రియం ఒరిజినల్ పత్రాల పరిశీలన ప్రక్రియను జాయింట్ కలెక్టర్ టి. ఎస్. చేతన్ ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు పరిశీలన ప్రక్రియను చేపట్టారు. గురువారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో 36 మంది దరఖాస్తుదారుల పత్రాలు పరిశీలన అనంతరం రైతు వారి పట్టా మంజూరు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఒరిజినల్ పత్రాలు లేనివారు సర్టిఫైడ్ నకలను సబ్ రిజిస్టర్ వారి నుండి పొంది సమర్పించాల్సి ఉంటుందన్నారు. అర్హులకు రైతు వారి పట్టాలు మంజూరు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓడిసి తాసిల్దార్ శ్రీధర్, కలెక్టరేట్ డిప్యూటీ తాహసిల్దార్ నాగార్జున రెడ్డి, సంబంధిత విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.